01ATP25F_01ATP25F.qxd 25-02-2024 PM 10:36 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 26 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

# నేడు అనంతపురంలో కాంగ్రెస్ భారీ సభకు సన్నాహాలు

**- మల్లికార్జున ఖర్గే,షర్మిలా రాక -సభ విజయవంతానికి రఘువీరా, శైలజనాథ్‌భారీ సన్నాహాలు**




అనంతపురం కొత్తూరు జూనియర్ కళాశాలలో బహిరంగ సభ జరిగే ప్రాంతంలో కాంగ్రెస్ తరపున భారీ కటౌట్లు ఏర్పాటు చేసిన దృశ్యం

**అనంతపురం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బ్యూరో:**
వైఎస్.షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ తరఫున అనంతపురం నుండి ఎన్నికల సం గ్రామానికి సిద్ధమౌతోందని, ఇందులో భాగంగా అనంతపురంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు కొత్తూరు బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తోంది. ఈ సభకు ఎఐసిసి అగ్రనేత, మల్లికారు ్జ న ఖర్గే, పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిలా రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరౌతున్నారు. ఈ సభకు ఎఐసిసి ప్రతినిధులతో పాటు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ముఖ్యులు కూడా హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలతో కలసి కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని ఎన్నికల కురుక్షేత్రంలోకి దిగనుంది. ఇందులో భాగంగా అనంతపురం సభకు కాంగ్రెస్‌తో పాటు సిపిఎం, సిపిఐ, రాష్ట్రనేతలు,జిల్లా నేతలు కూడా హాజరౌతున్నట్లు తెలుస్తున్నది. ఈ సభను విజయవంతం చేయాలని, సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్‌లు ప్రత్యేకంగా పట్టుదలతో ఉన్నారు. తమ సత్తా ఏమిటో చూపించాలని, రఘువీరారెడ్డి గట్టిపట్టుదలతో ఉన్నారు. అలాగే పిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రమరాజు కాంగ్రెస్, రాయలసీమ వ్యవహారాల ఇన్‌చార్జ్ జంగా గౌతమ్,అనంపురం జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దాదా గాంధీ, సుధాకర్, శంకర్, తదితరులు కూడా భారీ సన్నాహాలు చేస్తు న్నారు. మడకశిర, సింగనమల, పెనుకొండ, కళ్యాణదుర్గం తదితర నియోజకవర్గాల నుండి జన సమీకరణకు కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.

# జగన్‌కు ఓటేస్తే నియంతృత్వ పాలనే : పల్లె

**- ప్రజల విశ్వాసం కోల్పోయిన వైపీసీ**



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పల్లె రఘునాథరెడ్డి

**నల్లమాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త,**
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరొకసారి వైకాపాకు ఓటేసి గెలిపిస్తే రాష్ట్రంలో నియంతృత్వ పాలన రాజ్యమేలుతుందని మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని కురుమాల, గంగాపురం,చౌటకుంటపల్లి తదితర గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో పల్లెరఘునాథరెడ్డికి ప్రజలు పూలవర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధర్మపోరాటానికి బాటలు వేస్తున్నాడని, దీన్ని తెలుగు ప్రజలు ఓటు ద్వార తిరస్కరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అవినీతి చక్రవర్తిగా పేరుగాంచిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమం త్రిని చేస్తే రా ష్ట్రంలో అవినీతి పాలనకు ఆజ్యంపోసినట్లు అవుతుందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు అభివృద్ధి చేసిన ఫలాలను వైకాపా అధికారంలోకి రాగానే దోచుకొని జగన్‌మోహన్‌రెడ్డి అక్రమ మార్గంలో దోచుకున్న సొమ్ముతో మరొకసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడని, అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఆస్తులన్నీ కారుచౌకకే అమ్మేస్తాడన్నారు. దౌర్జన్యం, అహంకారాలతో విర్రవీగుతున్న వైకాపా పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో తీవ్ర ఆర్థిక లోటులో ఉన్న రాష్ట్రాన్ని దిశా, నిర్దేశం చేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన నాయుకుడు మన చంద్రబాబునాయుడు అని ఆయన పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసి పుట్టపర్తిలో తెలుగుదేశం జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ మైలేశివశంకర, కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, మైలేరామచంద్ర, సలాంఖాన్, పాపారాయుడు, ప్రసాద్‌రెడ్డి, బుట్టి నాగభూషణంనాయుడు, నరసింహారెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ పథకాలు కొన్ని బాగున్నాయి

- జగన్ పథకాలను కొనసాగిస్తూ కొత్తవాటిని అమలు చేస్తాం
- ఎన్నికల్లో చంద్రబాబు సిఎం కావడం ఖాయం
- టిడిపిలో అసంతృప్తులు పాలపొంగులాంటివి
- తెలంగాణ ఎన్నికలకు ముందే షర్మిలా వచ్చి ఉంటే బాగుండేది
- షర్మిల ట్రైన్ మిస్సయ్యింది - ఉమ్మడి అనంతలో 14కు 12 సీట్లు గెలుస్తాం
- మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న జెసి దివాకర్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బ్యూరో**
రాష్ట్రంలో వైఎస్.జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలలో కొన్ని బాగున్నాయి, నేనుకూడా ఒప్పుకుంటున్నా, టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ పథకాలను కొనసాగిస్తూ కొత్తపథకాలు అమలు చేస్తామని సీనియర్‌నేత, అనంతపురం మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎపి రాజకీయాల్లోకి తెలంగాణ ఎన్నికలకు ముందే షర్మిలా రెడ్డి వచ్చి ఉంటే బాగుండేదని, షర్మిల ట్రైన్ మిస్స య్యిందని, షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ అభ్యర్థులు బరిలోకి దిగడం వల్ల వైసిపి ఓట్లు చీలుతాయని ఆయన వెల్లడించారు. ఆదివారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెసి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయాలపై స్పందించారు. ఎపిలో ఎలక్షన్ వేడి లేదని, నాకు ఇంకా రాజకీయాల వాసన పోలేదని, అందుకే ప్రస్తుత రాజకీయాలపై స్పందించాలనుకున్నాను అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగైనాజగన్‌ను గద్దె దించాలని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు వారి ఆత్మీయులకు కూడా కొన్ని చోట్ల టికెట్‌లు ఇవ్వలేదన్నారు. సర్వేల ఆధారంగా గెలుపే ధ్యేయంగా చంద్రబాబు అభ్యర్థులను ఎంపిక చేశారన్నారు. టికెట్ రాని వారికి అసంతృప్తి సహజమని, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి చంద్రబాబుకు అత్యంత సన్నిహితులని అయినా మార్పు తప్పలేదన్నారు. పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి పార్టీలో సీనియర్ అని, పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారన్నారు. వివిధ కారణాల వల్ల వారికి కూడా పార్టీ టికెట్ ఇవ్వలేకపోయిందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించాలన్న లక్ష్యంతో టిడిపి ముందుకెళుతోందని, ఇందుకు అన్ని పార్టీలు ఏకమయ్యాయని, అందులో భాగంగా షర్మిలా రెడ్డి కూడా జగన్ గద్దె దించేందుకు ముందుకు వచ్చిందని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలుగుదేశం పార్టీలో నేతలందరూ ఐక్యంగా అభ్యర్థుల విజయం కోసం పని చేస్తారని, పార్టీ అంతా ఏకతాటిపై ఉందన్నారు. అభ్యర్థుల ఎంపికలో తెలుగుదేశంలో నిన్న ఉన్నంత అసంతృప్తి, టెన్షన్ ఇవాళ లేదని జెసి అభిప్రాయ పడ్డారు. ఈ అసంతృప్తి అంతా పాలపొంగు లాంటిదని, అసంతృప్తి వాదులను చల్లబరిచేందుకు పార్టీ అధిష్టాన వర్గం తగిన చర్యలు తీసుకుంటుందని, అవసరమైతే తాను కూడా మాట్లాడుతానని ఆయన చెప్పారు. నాలంటి వాళ్ళకు కూడా జగన్ అధికారంలోకి రాకూడదని ఉందని, ఓట్లు చీలకుండా ఉండేందుకు బిజెపితో పొత్తుకావాలనే కోరుకుంటున్నామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత బాగా ఉందని, జగన్ పరిపాలన అధ్వాన్నంగా ఉందని రోడ్లు ఏమాత్రం బాగాలేవని ఆయన వెల్లడించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు ఖచ్చితంగా సిఎం అవుతారని జెసి దివాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీల ధ్యేయం జగన్ అధికారంలోకి రాకూడదనే ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేనలకు ఎన్ని సీట్లు వస్తాయో తాను చెప్పలేను కానీ, వచ్చే ఎన్నికల్లో అనంతపురం జిల్లాలో మాత్రం 14కు గాను టిడిపి పార్టీకి 12 సీట్లు వస్తాయని ఆయన జోస్యం చెప్పారు.

### జెసి పవన్ రెడ్డికి టికెట్ విషయం తెలియదు...

వచ్చే ఎన్నికల్లో లోక్‌సభకు టిడిపి టికెట్ జెసి పవన్ రెడ్డికి వస్తున్నారా? అని విలేకరులు ప్రశ్నించగా, తన కుమారుడు పవన్ రెడ్డికి టికెట్ ఎక్కడా? అన్న విషయం తనకు తెలియదని మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానాన్ని మా సోదరుడు, నా కుమారుడు పవన్ రెడ్డిలు కలసిన మాట వాస్తవమన్నారు. మా కుటుంబానికి ఒక్క టికెట్ అని మాత్రం చంద్రబాబు మాకు చెప్పలేదన్నారు. జగన్ సభలకు జనం ఇతర జిల్లాల నుండి వస్తున్నారు? మందు, ముక్కా ఉంటేనే జగన్ సభలకు జనం వస్తున్నారని ప్రశ్నకు సమాధానంగా జెసి.దివాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# అధికారం ఉన్నా లేకున్నా

# రాయదుర్గంలోనే ఉంటా

**29 కుటుంబాలు టిడిపిలో చేరిక... ప్రజలకు ఏమీ చేయలేని అసమర్ధుడు మెట్టు..... మాజీమంత్రి కాలవ**



పార్టీలో చేరిన వారికి తెదేపా కండువా వేసి ఆహ్వానిస్తున్న కాలవ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**
నియోజకవర్గం పరిధిలోని గుమ్మఘట్ట మండలంలోని తాళ్లకెర గ్రామంలోని వైయస్‌ఆర్‌సీపీ పార్టీకి చెందిన 29 కుటుంబాలు తెలు గుదేశం పార్టీ తీర్థం పుచుకున్నారు. ఆదివారం తాళ్లకెర గ్రామం లో మన కోసం మన శీనన్న కార్యక్రమంలో భాగంగా వీరు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాయదుర్గం లోనే ఉంటూ ఇక్కడే నా సొంత ఇంటిని నిర్మించుకున్నానని, ఇక్కడే ఉంటా నని అధికారం ఉన్నా లేకున్నా ఇక్కడే జీవిస్తానని, రాయదుర్గం నియోజ కవ ర్గం మీద ఉన్న నా బాధ్యతఅని ఆయన పేర్కొన్నారు. రాయదుర్గం నియో జకవ ర్గంలో మెట్టు గోవిందరెడ్డి ఏ గ్రామానికైనా ఏఒక్క పనినైనా చేశాడో నిరూపిం చుకోవాలని ఆయన మెట్టును ప్రశ్నించారు. మెట్టు ప్రజా జీవితానికి అర్హుడు కాదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2004లో ఎమ్మెల్యేగా ఉన్న ప్పుడే రాయదుర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడులు జరిగితే ఎవ రి జోలికి పోవద్దండి, కోట్లాటలకు పోవద్దండి కొట్లాడితే నావద్దకు రావద్దండి అని చెప్పిన నాయకుడు మెట్టు గోవిందరెడ్డి అన్నాడని దీనిని ఆయన చుట్టు తిరుగుతున్న తిరిగే వైసిపి నాయకులు తెలుసుకోవా లన్నారు. 2009లో కాపు రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత అక్కడ ఉన్న 40మంది నాయకులను పిలిసి నాకు ఈ రాజకీయాలు వద్దు, పార్టీలు వద్దని తట్టబుట్ట సద్దుకొని బెంగళూరుకు వెళ్లిన వ్యక్తి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. కావున ఆయన ఓడిపోయిన మరుసటి రోజే రాయదుర్గంను ఖాళీ చేసి పోతా డని, వైసీపీ నాయకులు మెట్టు గోవిందరెడ్డిని నమ్మి మోసపోవద్దని ఆయన హితు వు పలికారు. ఎమ్మెల్యే పధవిని అడ్డుపెట్టుకొని వ్యాపారాలు పెంచుకుం టాడు తప్పా ప్రజలకు ఏమీ చేయలేని అసమర్థుడు మెట్టు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల పైకానీ, కార్యకర్తలపై కానీ ఎవరూ ఏమిచేసినా వారికి చక్రవడ్డీతో సహా ముయికి ముయి ఇవ్వడం ఖాయమని ఆయన వైసీపీ నాయకులు సలహా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి రావాలని ప్రజలకు మంచి చేయాలని ఆయన వైసీపీ నాయకులు సూచించారు. రైతులకు అన్నం పెట్టే వాడు, రైతులను ఆదుకునే వాడు రాజకీయ నాయకుడుగా ఉండాలన్నారు. గతంలో ఐదు సంతవ్స రాలు నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలు సంతో షం గా జీవించాలని కష్టపడి పనిచేసిశామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క అవ కాశం ఒక్క అవకాశమని ప్రజలను మోసం చేసి ఓటు వేయించుకొని నట్టే ట ముంచాడన్నారు. రాష్ట్ర భవిష్యత్తును సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్ మో హన్‌రెడ్డి అని ఆయనన్ను ప్రజలు అందరూ చీదరించుకుంటున్నాడన్నా రు. నాకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే రూ.4,500కోట్లు నిధులు తీసుకు వచ్చి అడుగడుగునా నా అభివృద్ధి కార్యక్రమాలు చూపిస్తున్నానని, సెల్ఫీ చాలెం జ్‌లు 50వారాలు పాటు నేనే చేశానంటూ ప్రజలకు చూపించామన్నారు. కావున తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించాలని, నన్ను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ కరేగౌడ మంజునాథ, తెదేపా నాయకులు కాలవ సనన్న, గిమల్లప్ప, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే నా జీవితం అంకితం

**- ఆదరించండి...అభిమానించండి - తోడ్పాటు అందిస్తాం - ఎన్నికల ప్రచారంలో కందికంట**



మీడియాతో మాట్లాడుతున్న కందికుంట

**కదిరి టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
ప్రజల కోసమే నా జీవితం అంకితం చేస్తానని ఎన్నికల్లో ఆదరించి అభిమానిస్తే తోడ్పాటు అందిస్తానని కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్లలో ఎన్నికల ప్రచారాన్ని కందికుంట నిర్వహించారు. కందికుంట రాగానే టిడిపి, జనసేన నాయకులు బాణాసంచా పేల్చుతూ పూలవర్షం కురిపించి మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలు తనపై చూపిన ఆదరణ అభిమానాలు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. నియోజకవర్గంపై పూర్తి స్థాయిలో పట్టు ఉందని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని రంగాలను అభివృద్ధి చేస్తానన్నారు. అభివృద్ధి చేసేవారికే ఓటు వేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు విసిగిపోయారని ప్రజల వద్దకు వెళ్లినప్పుడు వారి నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ఎన్నికల్లో గంపెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు హామీలను అమలు చేస్తామన్నారు. యువత వైకాపా ప్రభుత్వంలో మోసపోయారని గ్రామాల్లోకి వెళ్లినప్పుడు దగ్గరుండి తమ వెంట నడుస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఈ ప్రాంతంలో పరిశ్రమలు లేక వలసబాట పడుతున్నారని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరువుకు నిలయమైన కదిరి ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని బడాయి కూతలు కూసిన జగన్ హామీలు ఎందుకు విస్మరించారో తెలపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని గత ఎన్నికల్లో మద్యపాన నిషేదం చేసి ఓటు అడుగుతానన్న కూతలు కూసిన జగన్ అక్రమ మద్యం వ్యాపారంతో బారీగా దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందని వచ్చే ఎన్నికల్లో అధికారం టిడిపిదే అని కందికుంట స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కందికుంట

# జిల్లాలో ప్రశాంతంగా ఎపిపిఎస్‌సి గ్రూప్-2

**- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బ్యూరో:**
జిల్లాలో ఎపిపిఎస్‌సి గ్రూప్-2 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గౌతమి తెలిపారు. ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి 01:00 గంట వరకు గ్రూప్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 111 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 84.37% హాజరు నమోదైందన్నారు. పరీక్షలకు 32,392 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 27,328 మంది హాజరయ్యారన్నారు. 5,063 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారన్నారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా పరీక్షలు జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# గ్రూప్-2 పరీక్షలకు 85.14% మంది హాజరు

**- 8239 మందికి గాను 1224 మంది గైర్హాజరు - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**

**పుట్టపర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 28 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -2 పరీక్షలు సజావుగా జరిగినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు.

ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు నిర్వహించిన ఈ పరీక్షల్లో మొత్తం 8239 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 7015 మంది పరీక్షలకు హాజరయ్యారని, 1224 మంది గైర్హాజరైనట్లు తెలియజేశారు. మొత్తం 85.14% మంది పరీక్షలకు హాజరు కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నామని, తద్వారా పరీక్షలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయని కలెక్టర్ తెలిపారు.

కన్నుల పండువగా అశ్వర్థనారాయణ స్వామి తిరుణాల
ఏపిఎల్ సీనియర్ క్రికెట్ టి-20 IIవ రౌండ్ మ్యాచ్‌లు
4
వైభవంగా భగళాముఖి అమ్మవారి రథోత్సవం

## శివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం

- అందరి సహకారంతోనే ఉత్సవాలు...
- లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటి ఛైర్మెన్ రామానందన్...



గ్రామస్థులతో చర్చిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని లేపాక్షి ఆలయ కమిటి ఛైర్మెన్ రామానందన్ పేర్కొన్నారు. ఆదివారం వీరభద్రాలయంలో ఛైర్మన్ రామానందన్, ఆలయ ఈఓ నసింహమూర్తి అధ్యక్షతన శివరాత్రి ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన శివరాత్రి ఉత్సవాల పై చర్చించారు. ఈ ఏడాది శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో గ్రామ పెద్దలు ఆలయ కమిటి డైరెక్టర్లతో కలిపి చర్చించారు. ఈ ఏడాది జరిగే ఉత్సవాలు గతంలో కంటే విభిన్నంగా ఉండడంతో పాటు అందరిని అలరించే విధంగా ఉండాలని పలువురు పేర్కొన్నారు. అందుకు అవసరమైన నిధుల సేకరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఛైర్మెన్ రామానందన్ మాట్లాడుతూ ఏడాది శివరాత్రి ఉత్సవాలను గతంలో కంటే భిన్నంగా పర్యాటకులను ఆకట్టుకునే విధంగా నిర్వహిద్దామని నిర్ణయించారు. శివరాత్రి జాగారం రోజున రాత్రి అందరిని ఆకట్టుకునే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిద్దామని నిర్ణయించారు. అదే విధంగా లేపాక్షిలో విద్యుత్ దీపాలంకరణ చక్కగా ఉండే విధంగా చర్యలు తీసుకుందాం అన్నారు. బ్రహ్మరథోత్సవం రోజున రథాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించే విధంగా చర్యలు తీసుకుందామని సూచించారు. దేవాదాయ శాఖ కొంత నిధులను సమకూర్చడం జరుగుతుందని ఈఓ నరసింహమూర్తి పేర్కొన్నారు. మిగిలిన నిధుల సేకరణకు తన వంతు కృషి చేస్తానని రామానందన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంజనరెడ్డి, స్థానిక సర్పంచ్ ఆదినారాయణ, చోలసముద్రం గోపి, మధు, వేణు, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, ఆలయ కమిటటి డైరెక్టర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి 15 కుటుంబాలు చేరిక




పార్టీలో చేరిన కార్యకర్తలు

**కణేకల్లు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

కణేకల్లు మండల పరిధిలోని శనీశ్వరస్వామి దేవాలయం ఆవరణము నందు ఆదివారం 15కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరి నాగరాజు పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. టౌన్ కన్వీనర్ మహబూబ్ బాషా, మన్సూర్ శర్మాస్‌వలి, మాబు, సలీం, సైఫుల్లా, పరమేష్, జిలాన్, జాను, మురళి, గౌస్, కలీం, నూర్ మహమ్మద్, దాదు, సిలార్‌బాష, నారాయణస్వామి, కృష్ణ, ఫక్రుద్దీన్, రహంతుల్లా, రిజ్వాన్ బాషా, ఆటో సలీం తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోరి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పుంజుకుంటుందన్నారు. వీరంతా సీపీఐ పార్టీ నుంచి పార్టీలోకి చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు.

## పూలచర్లలో నీటి కటకట...

**కణేకల్లు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**



తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కణేకల్లు మండలంలోని పూలచెర్ల గ్రామంలో తాగడానికి నీళ్లలేక కిలో మీటర్ల దూరం వెళ్లి దాహార్తిని తీర్చుకొనే పరిస్థితి ఏర్పడిందని ఆ గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఈ 15సంవత్సరాల కాలంలో మునుపెన్నడూ లేని విధంగా ఈ పరిస్థితిని ఎదుర్కొవడం ఇదే మొదటి సారి అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాడడానికి నీళ్ల కోసం కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యుద్ధ ప్రాధిపతకన గ్రామంలో త్రాగునీటి పంపిణీ చేయాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

## వైసీపీ వైఫల్యాలకు నిరసనగా ప్రజా పోరుబాట



ప్రజా పోరు నిర్వహిస్తున్న దృశ్యం

**కణేకల్లు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

రెండవ విడత ప్రజా పోరఉ సందర్బంగా కణేకల్లు మండలంలో గెనిగేరా, గోనేహాళ్ క్రాస్, గోనేహాళ్, ఎస్ఆర్ఎస్ క్యాంపు, బెనికల్లు, బ్రహ్మసముద్రం, 43ఉడేగోళం, మాల్యం గ్రామాలలో ప్రజా పోరుబాట ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు నూటికి 80శాతం బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మా పథకాలుగా చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త, నాయకులు సైనికులుగా పనిచేయాలన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి, శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి తిమ్మారెడ్డి, జి.సత్యనారాయణరెడ్డి, ఎమ్. మల్లయ్య చౌదరి, నాగభూషణం, విజయకుమార్, హనుమంతరెడ్డి, అరుణ, తిప్పరెడ్డి, మేఘనాథ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిసీ కాలనీలో చోరీ

**గుత్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

పట్టణంలోని బిసి కాలనీలో నివాసముంటున్న నరేంద్ర అనే వ్యక్తి గృహంలో చోరీ జరిగింది. 3 రోజుల క్రితం అతడు ఊరికి వెళ్ళి ఉండగా ఆదివారం వచ్చి చూడగా చోరీ జరిగినట్లుగా తెలిసింది. ఈ సంఘటనలో 30 వేలకు పైగా నగదు, ఒక టివి కొన్ని వెండి ఆభరణాలు చోరీ అయ్యాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైకాపాను ఆదరించండి : మెట్టు



వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

**రాయదుర్గం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ముఖ్యమంత్రిగా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించాలని ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్, నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని 17వ వార్డులో ఆయన పర్యటించి ఇంటింటా తిరుగుతూ ప్రజలను ఆత్మీయత పలకరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి వైయస్ఆర్ పార్టీ ఎమ్మెల్యేగా నన్ను, ఎంపిగా శంకరణారాయణను గెలిపిచాలని కోరారు. అలాగే ఇలాంటి సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన మెట్టు...

**బొమ్మనహాళ్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**



బోరు వేయిస్తున్న దృశ్యం

మండలంలోని దర్గా హోన్నూరు గ్రామంలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విష యాన్ని గ్రామ సర్పంచ్ మరియు ఎంపిటిసి రామ కృష్ణలు ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్, నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు దృష్టికి తీసుకుపోవడంతో ఆయన వెంటనే స్పందించి ప్రజల తాహార్థిని తీర్చడానికి రెండు బోరును వేయించారు. దీంతో గ్రామంలోని ప్రజలు మెట్టు గోవిందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆర్.రామాంజినేయులు, సీనియర్ వైసీపీ నాయకులు పి.ఆనంద్ రెడ్డి, వైస్ సర్పంచ్ ఆర్ నాగరాజు, నాయకులు కళేకుర్తి వన్నూరుస్వామి, జలేంద్ర, పోతప్ప, నాగరాజు, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేమకల్లులో కాలవ భరత్ ప్రత్యేక పూజలు

**బొమ్మనహాళ్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**



స్వామివారి పూజలు అనంతరం నాయకులతో కాలవ భరత్

మండల పరిధిలోని నేమకల్లులో ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజినేయ స్వామి దేవాలయంలో ఆదివారం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడు కాలవ భరత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులను ప్రకటించడంతో తన తండ్రి 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే మండలంలో ఉన్న ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీని గెలింపిచు కోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లి హనుమంతరెడ్డి, టిడిపి నాయకులు కొత్తపల్లి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29 నుండి హాజరత్ సయ్యద్ షా మస్తాన్ స్వామి ఉరుసు మహోత్సవం



హాజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి దర్గా

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

కొత్తచెరువు గ్రామంలో మతసామరస్యానికి ప్రతీకగా వెలసిన హాజరత్ సయ్యద్‌షా మస్తాన్ వలి 121వ ఉరుసు మహోత్సవంను ఫిబ్రవరి 29 నుండి ప్రారంభం కానుంది. 29వ తేది గంధంపూజ, మార్చి 1వ తేదిన దీపారధన, ఖవాలీ, 2వ తేదిన జియారత్ కార్యక్రమాలతో ఉరుసు మహోత్సవంను నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ మేనేజర్ కె.అతావుర్ రహిమాన్ ఓ ప్రకటనలో తెలియజేశారు.కావున ఎప్పటి వలెనె ఈ సంవత్సరం కూడా హిందూ, మహమ్మదీయ సోదరులు కలసి హాజరత్ సయ్యద్ షా మస్తాన్ వలీ ఉరుసు మహోత్సవంలో పాల్గొని వారి కృపకు పాత్రులు కావలెనని ఆయన కోరారు.

## నేడు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ

**బొమ్మనహాళ్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

నేడు(సోమవారం) మధ్యాహ్నం 1గంటలకు మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు ఇంటి పట్టాల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు ఆర్.రామాంజినేయులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని జెడ్పిటిసి, ఎంపిపి, వైస్ ఎంపిపిలు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, మండలంలోని ముఖ్య నాయకులు, అన్ని అనుబంధ విభాగాల సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారతులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, విద్యాకమిటి ఛైర్మెన్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆర్టీసి డ్రైవర్లపై చర్యలు తీసుకోండి

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ఆర్టీసి డ్రైవర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివారం బళ్లారి నుండి రాయదుర్గంకు వస్తున్న ఏపిఎస్ఆర్టీసి బస్సు నెంబర్ ఏపి39యూఎం2260 సాయంత్రం 4.30గంటల సమయంలో మండలంలోని ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద మరియు లక్ష్మమ్మ దేవాలయం సమీపంలో రెండు చోట్ల ఉన్న మహిళా ప్రయాణికులు చిన్నపిల్లలతో సహా బస్సు కోసం వేచిచూస్తుండగా ఈ బస్సు డ్రైవర్ అక్కడ నిలపకుండా ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తున్నారన్నారు. ప్రయాణికులు అక్కడ వేచిచూస్తున్నారని బస్సులో ఉన్న ప్రయాణిసులు డ్రైవర్‌ను అడిగితే నీకు ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోమంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడన్నారు. ఇలాంటి డ్రైవర్లపై తక్షణమే చర్యలు తీసుకోని ప్రయాణికులకు సహకరించాలని ఆర్టీసి డిఎంను తోటి ప్రయాణికులు కోరుతున్నారు.

## టీడీపీలో చేరిన 60 కుటుంబాలు

- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పయ్యావుల శ్రీనివాసులు



టీడీపీలో చేరిన వారితో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని కూడేరు మండలం కలగళ్ల గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వైసీపీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఉరవకొండ మండల పరిధిలోని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ స్వగ్రామమైన పెద్దకౌకుంట్లలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారు పార్టీలో చేరగా టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు వారికి కండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధి పయ్యావుల సోదరులు ఎంతో కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెంది అన్నివర్గాల ప్రజలు, రైతులు సంతోషంగా ఉంటారని నమ్మి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలగళ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పీసీ ప్యాపిలి తండా నుంచి మరో 10 కుటుంబాలు:**

వజ్రకరూరు మండలం పీసీ ప్యాపిలి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పెద్ద కౌకుంట్ల గ్రామంలో వారు టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు సమక్షంలో పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సజావుగా గ్రూప్ 2 పరీక్షలు




పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

పట్టణంలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కే ంద్రాలలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిగాయి. మొత్తం 1808 మంది హాజరు కావాల్సి ఉండగా 1342 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 466 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ



రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి 64వ జన్మదినం సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు వై.విశ్వేశ్వరరెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఎన్నెన్నో ఉన్నత పదవుల అదిరోహించి ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, టౌన్ బ్యాంకు అధ్యక్షులు చంగల మహేష్, వక్ఫ్ బోర్డు జిల్లా సభ్యులు జి.యం.ఎస్.మీరాన్‌బాషా, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, సచివాలయ కన్వీనర్ నిర్మలనాయక్, నాయకులు యం.బసవరాజు, జి.కె.సుబ్బలక్ష్మి, మిడతల చంద్రమౌళి, ఎం.సి.నాగభూషణం, వడ్ల సలీం, పామిడి నూర్, అన్వర్, తాజు, శీన, యుసుఫ్, పచ్చిరవి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

-ముఖ్య అతిధిగా హాజరైన యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య

-220 మంది కంటి పరీక్షలు, ఆపరేషన్లకై 38 మంది ఎంపిక



కంటి పరీక్షలను పరిశీలిస్తున్న ముఖ్య అతిధి యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య,

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ఉరవకొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బళ్లారికి చెందిన ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. పట్టణంలోని లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో జరిగిన కంటి వైద్య శిబిరాన్ని యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య ముఖ్య అతిధిగా హాజరైన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలవల్ల ఎందరికో ప్రయోజనం చేకూరుతోందన్నారు. కంటి వైద్య నిపుణుల బృందం 220 మందికి పరీక్షలు నిర్వహించి 38 మందికి ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. వీరిని బళ్లారి తరలించి ఆపరేషన్లు చేయించి తిరిగి ఉరవకొండకు తీసుకురావడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యం.సి.జయకృష్ణ, కార్యదర్శి ఇంద్రావతి సురేంద్ర, కోశాధికారి శ్రీరాములు, సభ్యులు యేళ్ల ప్రభాకర్‌నాయుడు, టి.గణేష్‌బాబు, కె.బాలచంద్ర, యం.సి.నాగభూషణం, బి.లక్ష్మినారాయణ, సి.నాగేశ్వరరావు, పి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'స్పందన' ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**పుట్టపర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి స్పందన కార్యక్రమాన్ని సోమవారం యధాతథంగా నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలలో కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం నుండి పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన హాలు నందు ఉదయం 09:30 గంటల నుండి నిర్వహించడంజరుగుతుందన్నారు. కావున ప్రజలు వారి వారి సమస్యలను వినతుల రూపంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటించాలని సూచించారు.

## వై.విశ్వేశ్వరరెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్‌సీపీ ముస్లీం మైనార్టీలు



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న వైసీపీ ముస్లీం మైనార్టీ నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు వైఎస్సార్‌సీపీ ముస్లీం మైనార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం అనంతపురంలోని ఆయన నివాసానికి వెళ్లిన మైనార్టీ నాయకులు వై.విశ్వేశ్వరరెడ్డి శాలువాకప్పి సన్మానించి ఆయన బాగుండాలని ముస్లీం సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ వై.విశ్వేశ్వరరెడ్డి సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కాగా రాత్రి ముస్లీం మైనార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహం కూడలిలో పెద్దఎత్తున బాణాసంచా పేల్చి భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ హాజీ వడ్ల షేక్షావలి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్ల సలీం, నాయకులు పామిడి నూర్, జేసీఎస్-2 కన్వీనర్ మద్దికె అన్వర్, వడ్ల షామీర్, బెలగల్ షమ్ము, ఏజియాజ్, వజ్రకరూరు జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, ఐటీ విభాగం నాయకులు తేజ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో చేర్చండి

- టీడీపీ, కాంగ్రెస్ మండలాల అధ్యక్షులకు యుటీఎఫ్ వినతి



వినతిపత్రం అందిస్తున్న యుటీఎఫ్ నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో ప్రకటించబోయే పార్టీల మేనిఫెస్టోల్లో పాత పెన్షన్ విధానాన్ని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న హామీను చేర్చేలా రాష్ట్ర నాయకత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) ఆదివారం టీడీపీ ఉరవకొండ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, వజ్రకరూరు మండల అధ్యక్షులు నూతేటి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీల మండల అధ్యక్షులు శ్రీకాంత్‌వర్మలకు విన్నవించింది. ఈ సందర ్బంగా యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి, కార్యదర్శి శేఖర్ తదితరులు మాట్లాడుతూ పార్టీలు ప్రకటించబోయే మేనిఫెస్టోల్లో ఓపీఎస్ విధానాన్ని పునరిద్ధరిస్తామని స్పష్టమైన హామీ ఇస్తారో ఆ పార్టీలకే ఎన్నికల్లో ఓట్ ఫర్ ఓపీఎస్ అనే నినాదంతో మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో 11 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వారిలో అందులో దాదాపు ఐదున్నర లక్షలమంది రెగ్యులర్ ఉద్యోగులు కాగా మిగిలినవారు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులన్నారు. రెగ్యులర్ ఉద్యోగులలో కూడా 3 లక్షల మందికి 2004లో ప్రారంభమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు జరుగుతున్నదన్నారు. ఈ పెన్షన్ విధానంవల్ల ఉద్యోగులకు ఏ మాత్రమూ లాభం లేకపోగా వారి జీవిత చరమాంకంలో భద్రత లేకుండా పోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీపీఎస్ అనే మరో కొత్త పెన్షన్ విధానం ప్రకటించినప్పటికీ అది కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానమేతప్ప మరొకటి కాదన్నారు. దానివల్ల ఉద్యోగులకు భద్రత అభించదని 2004కు ముందు అమలైన పాత పెన్షన్ విధానం అందరికీ శ్రేయస్కరం అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలువల్ల ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, సిక్కిం రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేణుగోపాల్, మండల కార్యదర్శి మోహన్, నాయకులు శ్రీనివాసులు, ఉమాపతి, రఘు, జయరాం, లక్ష్మినారాయణ, పూలబాషా తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా గ్రూప్-2 పరీక్ష



మహాత్మా డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంవద్ద అభ్యర్థుల సందడి

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

గ్రూప్-2 పరీక్ష ఆదివారం ఉరవకొండలో సజావుగా జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహాత్మా డిగ్రీ కళాశాల, వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పరీక్ష కొనసాగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అభ్యర్థులు ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవడం కనిపించింది. పరీక్ష కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలు చేసిన పోలీసులు పరీక్షకు హాజరైన అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేసి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. పరీక్ష ఉదయం 10.30 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు జరిగింది. పరీక్ష అనంతరం అభ్యర్థులు గమ్యస్థానాలకు చేరడానికి ఇబ్బందులు పడటం కనిపించింది.

## నిప్పంటుకొని గడ్డివాములు దగ్ధం



మంటలను ఆర్పుతున్న గుంతకల్లు అగ్నిమాపక సిబ్బంది

**ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని ప్రభుత్వాసుపత్రి సమీపంలో ఆదివారం మధ్యాన్నం జరిగిన అగ్నిప్రమాదంలో వరిగడ్డి వాములు పూర్తిగా దగ్ధం అయ్యాయి. గ్రామానికి చెందిన రైతులు గోనపాటి శీనప్ప, మల్లికార్జునలు మూగ జీవాల కోసం ఇతర ప్రాంతాల నుండి గడ్డి కొనగోలు చేసి దొడ్లలో నిల్వ చేసుకోగా ఉన్నఫలంగా మంటలు చెలరేగి నిమిషాల్లోనే అన్ని గడ్డివాములకు వ్యాపించాయి. దీంతో మంటలు అదుపు చేయడానికి స్థానికులు ప్రయత్నించినా ఫలితం లేకపోగా గుంతకల్లు అగ్నిమాపక వాహనం గ్రామానికి చేరుకొని కొన్ని గంటలపాటు సిబ్బంది శ్రమించి మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే జరుగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన గోనపాటి శీనప్పకు 5 లక్షలు, మల్లికార్జునకు 2 లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తమకు పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకొంటున్నారు.

03ATP24_03ATP24.qxd 25-02-2024 PM 10:43 Page 1



# భక్తజనసంద్రం అశ్వత్థక్షేత్రం



శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం



శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం



ఉత్సవ విగ్రహాలను అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్(పెద్దపప్పూరు), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థం మాఘమాసం మూడవ వారం తిరుణాల సందర్భంగా ఆదివారం అశ్వత్థక్షేత్రం భక్తజనసంద్రంగా మారింది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలిం గేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో స్వామివారి నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. శ్రీఅశ్వ త్థనారాయణస్వామి, శ్రీచక్రభీ మలింగేశ్వరస్వామిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్టీసి అధికారులు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్లు, జెయింట్‌వీల్, తదితరవి భక్తులతో కిక్కిరిసిపోయాయి. తిరుణాలలో ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా డిఎస్‌పి గంగయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## వివాహవేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి



శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్, రూరల్ పరిధిలోని ఆంధ్రనాంచరమ్మ కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన వివాహవేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## విద్యార్థులకు మొబైల్ ఫోన్‌ల దుష్పరిణామం గురించి జాగృతి కార్యక్రమం



కురుగోడులో పాఠశాల విద్యార్థులకు జాగృతి కార్యక్రమం నిర్వహించినప్పటి దృశ్యం

బళ్లారి, ఫిబ్రవరి25, ప్రభాతవార్త; కర్ణాటక రాష్ట్ర పాఠశాల అభివృద్ధి, పర్యవేక్షణ సమన్వయ వేదిక జిల్లాశాఖ, బళ్లారి ఆర్‌వైఎంఈసీ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల సంయుక్తాధ్వర్యంలో కురుగోడులోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, హైస్కూల్ విద్యార్థులకు విద్యకు సంబంధించి జాగృతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 850 మంది విద్యార్థులకు మొబైల్ ఫోన్‌ల వినియోగంతో విద్యార్థులకు తలెత్తే దుష్పరిణామాల గురించి చిరు నాటక ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఇదే సందర్భంలో పరిసర సంరక్షణ పట్ల జాగృతి, సామాజిక బాధ్యతల గురించి అవగాహన, ఉన్నత చదువులపై ఆసక్తి ఏర్పరుచుకునే విషయమై, క్రీడలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించి చెప్పారు. ఈ సందర్భంలో జిల్లా అధ్యక్షుడు జె.వి.మంజునాథ్ మాట్లాడుతూ తమ సంస్థ జిల్లాలోని అన్ని ప్రభుత్వ స్కూళ్ల సర్వతోముఖాభివృద్ధికి శ్రమిస్తున్నట్లు, ప్రభుత్వ పాఠశాలల ఎస్‌డీఎంసీ సమితి 18 మందితో కూడి ఉన్నదని, 2001లో సమితి ఏర్పాటయ్యిందని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, షూలు, సాక్సులు, ఉత్తమ ఉపాధ్యాయ సిబ్బంది, ఉత్తమరీతిలో తరగతి గదుల వ్యవస్థ, విశాలమైన ఆట మైదానాలు, శౌచాలయాల వ్యవస్థ, శుద్ధ తాగునీటి వ్యవస్థ, ఇలా అనేక విద్యార్థులకు అన్ని సౌలభ్యాలను మన ప్రభుత్వ పాఠశాలలు కలిగి ఉన్నాయన్నారు. ఈ సందర్భంలో ఆర్‌వైఎంఈసీ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది అపర్ణ, రాజశేఖరయ్య, శశికళ, వినూత, ప్రశాంత్, సునీత, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గదగ బెటగేరి పట్టణంలో త్రాగునీటికి కటకట
### : మహిళలు ఖాళీ బిందెలతో నగరసభ కార్యాలయం ముందు ధర్నా

గదగ,(బెటగేరి)ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధిః ఉత్తరకర్ణాటకలోని న్యాయశాఖ మంత్రి హెచ్‌కె.పాటిల్ ప్రాతినిధ్యం వహించే గదగ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రముఖ నగరసభ గదగబెటగేరి పట్టణంలో వేసవి వలన త్రాగునీటికి ఎద్దడి ఏర్పడింది.ఈ పట్టణంలో ఆదివారం వందలాది మహిళలు ఖాళీ బిందెలు చేతబూని ప్రముఖ సర్కిల్ నుంచి పట్టణ పంచా యతీ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా చేశారు.తమకు వెంటనే త్రాగు నీటిని సరఫరా చేయాలని అధికారులను నిలదీశారు.మంత్రి జోక్యం చేసుకుని సదరు పట్టణంలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని ప్రజలకు అందిం చాలని ఆదేశించారు.వానలు కురవక ఉత్తర కర్ణాటక ప్రాంతంలో భీకరమైన కరవు నెలకొంది.

## ఆనేకల్ వద్ద బెంగళూరు విద్యార్థి సగం కాలిన శవం స్వాధీనం

ఆనేకల్( బెంగళూరునగరజిల్లా),ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతనిధిః బెంగళూరు నగర శివారులోని ఆనేకల్ పట్టణం సమీపంలోని సర్వేచెట్ల తోపులో ఆదివారం ఉదయం బెంగళూరు పోలీసులు సగం కాలిపోయిన విద్యార్థి మృతదేహాన్నిస్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలి పిన వివరాల మేరకు ఉత్తరభారతదేశానికి చెందిన హర్షిత్ కొట్నార్(22) ఆనేకల్ సమీపంలోని అలయన్స్ కాలేజీలో డిగ్రీ రెండోసంవత్సరం చదువుతున్నాడు.ఇతడు రెండు రోజుల నుంచిహాస్టల్ లో కనిపించకుండా పోయాడని అధికారులు చెప్పారు.

తన స్నేహితులతో కలసి ఆనేకల్ సమీపంలోని తెలగరహల్లి సర్వే తోపులో పార్టీ చేసుకునేందుకు వెళ్లగా స్నేహితుల మధ్య జరిగిన గొడవల్లో ఇతడు మృతి చెందాడని సదరు విద్యార్థి మృతదేహాన్ని అనుచరులు పెట్రోల్ పోసి తగలబెట్టారని పోలీసులు అనుమానిస్తున్నారు.కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## జిల్లాలో రాజ్యాంగ జాగృతిజాతా విజయవంతం.
### - జిల్లాకు రూ.1 లక్ష రాష్ట్రస్థాయి ప్రశస్తి
### - సీఎం సిద్ధరామయ్యచే ప్రశస్తి ప్రధానం



రాజ్యాంగ జాగృతి జాతాను జిల్లాలో పూర్తిగా అమలుపరిచి విజయవంతం చేసిన నేపథ్యంలో రూ.లక్ష రాష్ట్ర స్థాయి ప్రశస్తిని జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరుకు అందజేస్తున్న సీఎం సిద్ధరామయ్య. చిత్రంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి హెచ్.సి.మహాదేవప్ప అన్నారు.

బళ్లారి, ఫిబ్రవరి25, ప్రభాతవార్త; జనవరి 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 23వ తేదీ వరకు జరిగిన రాజ్యాంగ జాగృతి జాతా కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, సాంఘిక సంక్షేమశాఖల సంయుక్తాధ్వర్యంలో విజయవంతంగా అమలు జరిగింది. అమలు చేసినందుకు బళ్లారి జిల్లా యంత్రాంగానికి రూ.1 లక్ష నగదు రాష్ట్రస్థాయి ప్రశస్తి లభించింది. బెంగళూరు ప్యాలెస్ మైదానంలో శనివారం జరిగిన రాజ్యాంగం-జాతీయ ఏక్తా సమావేశం-2024 కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యచే జిల్లాధికారి, జెడ్పీ సీఈఓలు ప్రశస్తితో పాటు రూ.1 లక్ష చెక్కును స్వీకరించారు. జిల్లాలో ప్రారంభమైన నాటి నుంచి ముగిసేంతవరకు జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీల నేతృత్వంలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణాలు, నగరాల్లో సంచరిస్తూ రాజ్యాంగం పట్ల, రాజ్యాంగం విధుల పట్ల ప్రజల్లో విస్తృతంగా జాగృతి పరిచినట్లు, ఈ జాతాకు ఆయా గ్రామ పంచాయతీల అధ్యక్ష ఉపాధ్యక్షులతో పాటు సభ్యులు, తాలూకాస్థాయి, తాలూకా పంచాయతీలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పోలీసుశాఖ, జిల్లా మైనార్టీ వర్గాల సంక్షేమశాఖ, ఇతర జిల్లాస్థాయి అధికారులకు జిల్లాలోని సంఘ సంస్థలకు జాతా కార్యక్రమాల్లో అంబేడ్కర్ రాజ్యాంగం ప్రాధాన్యంపై ప్రసంగాలు చేసిన ప్రముఖ వ్యక్తులకు జాతా కార్యక్రమం జయప్రదం చేసినందుకు జిల్లా ప్రజలకు, ప్రతిరోజూ దిన పత్రికల్లో రాజ్యాంగ జాగృతిజాతా కార్యక్రమాల గురించి దినపత్రికల్లో వార్తా కథనాలు వచ్చేలా వార్తా ప్రచారశాఖ వారు చేసిన కృషి వల్ల జిల్లాకు రాష్ట్రస్థాయి ప్రశస్తి లభించిందని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సతీష్ ప్రకటనలో తెలిపారు. జిల్లా మీడియా ప్రతినిధులకు, పాత్రికేయులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు అధికారి పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు అంబేడ్కర్ జాగృతి జాతా ప్రశస్తి లభించడం జిల్లాకు, జిల్లా ప్రజలకు దక్కిన విజయమని అధికారి సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు.

## కేఆర్‌పీపీ పార్టీ కార్యాలయంలో గర్భిణులకు సీమంతం



కేఆర్‌పీపీ పార్టీ కార్యాలయంలో గర్భిణీ మహిళలకు సీమంతం చేస్తున్న పార్టీ నాయకురాలు గాలి లక్ష్మిఅరుణ

బళ్లారి, ఫిబ్రవరి25, ప్రభాతవార్త; కళ్యాణరాజ్య ప్రగతి పార్టీ (కేఆర్‌పీపీ) నాయకురాలు లక్ష్మి అరుణ గర్భిణీ మహిళలకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించి వారికి చీర, సారెలతో, పళ్లతో ఒడి నింపే కార్యక్రమం చేపట్టింది. బిసిలెహళ్లి గ్రామానికి చెందిన కేఆర్‌పీపీ కార్యకర్త జ్యోతికి, వారి కుటుంబ సంప్రదాయ పద్ధతి మేరకు పార్టీ కార్యాలయంలో లక్ష్మిఅరుణ సీమంత కార్యం జరిపి జ్యోతి ఆకాంక్షను నెరవేర్చారు. తన పుట్టింట్లో జ్యోతికి సీమంత కార్యం నడిపే సంప్రదాయం లేదు. అయితే జ్యోతికి సీమంతం చేయించుకోవాలన్న ఆకాంక్ష ఉండేది.

ఇదే విషయాన్ని తమ నాయకురాలు లక్ష్మిఅరుణతో చెప్పగా, వెంటనే సీమంత కార్యం నిర్వహించి జ్యోతి కోరిక తీర్చారు. ఈ కార్యక్రమంలో కేఆర్‌పీపీ మహిళా విభాగం పదాధికారులు పాల్గొన్నారు. తన పుట్టింటికంటే గొప్పగా సీమంత కార్యం మహిళల మధ్య జరుపుకోవడం తనకెంతో ఆనందంగా ఉన్నదని జ్యోతి తెలిపారు.

# కర్ణాటక వార్తలు

## కర్ణాటక హైకోర్ట్ ముఖ్య న్యాయమూర్తిగా నిలయ్ అంజారియా నియామకం

బెంగళూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధిః కర్ణాటక హైకోర్ట్ నూతన ముఖ్యన్యాయమూర్తిగా నిలయ్ అంజారియాఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు.బెంగళూరు రాజ్‌భవన్‌లో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ నూతన సిజెకు.ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య,న్యాయశాఖ మంత్రి హెచ్‌కె.పాటిల్‌తదితరులు పాల్గొన్నారు. జస్టిస్ నిలయ్ అంజారియా ఇంతకుముందు గుజరాత్ హైకోర్ట్ న్యాయధీ శులుగా సేవలుఅందించారు.

## బీజాపుర భూతనాళ చెరువుకు చిమ్మలగి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు నింపుతున్నాం : మంత్రి ఎంబి.పాటిల్



శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌రెడ్డి

విజయపుర, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త ప్రభాతవార్త ప్రతినిధిః కర్ణాటక ప్రభుత్వం వివిధ జిల్లాల్లో వేసవిలో చెరువులకునీటిని నింపే కార్యక్రమంలో బాగంగా విజయపుర జిల్లా విజయపుర నగరం సమీపంలోని భూతనాళ అతిపెద్దచెరువును జలాలతో నింపేపనులను జిల్లా మంత్రి ఎంబి.పాటిల్ ఆదివారం పరిశీలించారు.ఆయన ఇవాళచెరువు వద్ద చిమ్మలగి లిఫ్ట్ ఇరిగేషన్ బ్యారేజ్ నుంచి వస్తున్న నీటిని చెరువుకు మళ్లించే పనులు వీక్షించారు. సిద్ద రామయ్య సర్కారు రైతుల మేలుకోరి వేసవిలో వివిధచోట్ల చెరువులకు నింపే పనులు జారీ చేసిందన్నారు.ఈసారిబడ్జెట్‌లో పెద్దఎత్తున చెరువులు నింపే కార్యక్రమానికి నిధులు కేటాయించారు.భూతనాళ చెరువు నుంచి విజయపురనగరానికి త్రాగునీరు సరఫరా కానుందని మంత్రి చెప్పారు.

## దావణగెరె జిల్లా భద్రా కాలువ చివరి భూములకు నీరు : 144సెక్షన్ నిషేధ ఉత్తర్వులు అమల్లోకి

దావణగెరె,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధిః దావణగెరె జిల్లాలోని భద్రా కాలువ గుండా ప్రవహిస్తున్న సాగునీటిని దొంగచాటుగా మళ్లిస్తున్న రైతులను అదుపు చేసేందుకు ప్రభుత్వం కాలువ పొడవునా పోలీసు పహారా పెంచి

144సెక్షన్ నిషేధపు ఉత్తర్వులను జారీచేసింది.ఆదివారం ఈమేరకు జిల్లాధికారి మీడియాతో మాట్లాడుతూ ఈసారి భద్రా ఆయకట్టులో పదివేల ఎకరాల్లో వక్కలు కొబ్బరిసాగు జరుగుతుంది.కాలువ చివరి భూములకు నీరు అందించటానికి 13రోజుల పాటు భద్రా కాలువలో జలాలు విడుదల చేశామన్నారు.కాలువ ఎగువ ప్రాంతాల్లో రైతులు అక్రమంగా మోటార్ల నీటిపంపులతో పొలాలకు జలాలు తరలిస్తున్నారు వీరిని అరికట్టేందుకు 144సెక్షన్ నిషేధఉత్తర్వులను అమల్లోకి తెచ్చామని అధికారి చెప్పారు.

## తుమకూరు జిల్లాలో రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

తుమకూరు( గుబ్బి),ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధిః తుమకూరు జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకున్నరోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు తుమకూరు జిల్లా గుబ్బిపట్టణానికి చెందిన సిద్దణ్ణ(65),పత్ని శీల(55) తమ కుమారుడి కారులో గుబ్బి నుంచి మైసూరుకు వెళుతుండగాబెళ్లూరు క్రాస్ వద్ద ఎదురు నుంచి గూడ్స్ వాహనం ఢీకొట్టడంతో కారులో ఉన్న దంపతులు స్థలంలో మృతి చెందారు.కారును నడుపుతున్న సిద్దణ్ణ కుమారుడు యశస్ కు తీవ్రమైన గాయాలయ్యాయి.వీరిని బెళ్లూరు ఆసుపత్రిలో చికిత్సకోసం చేర్చారని పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీలో బిజెపి జెడిఎస్ నాయకుల చేరిక



కాంగ్రెస్‌పార్టీలో చేరిన బిజెపి జెడిఎస్ నాయకులు

బెంగళూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధిః మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి.కుమారస్వామి ప్రాతినిధ్యం వహించేరామనగరజిల్లా చెన్నపట్టణ తాలూకా నుంచి ఆదివారం బిజెపి జెడిఎస్ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖనాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

బెంగళూరు కెపిసిసి కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో చెన్నపట్టణబిజెపి నాయకుడు మాజీ మంత్రి సిపి.యోగేశ్వర్ ఆప్తుడు మలవేగౌడ,మాజీ ఎంఎల్ఎ అశ్వత్థ, రఘునందన్ ఒరామణ్ణ దుంతూరు విశ్వనాథ్‌తో వందలాది నాయకు లు డికె.శివకుమార్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.వీరి చేరికతో బెంగళూరు గ్రామీణ జిల్లా ఎంపీ పోటీల్లో డికె.సురేష్‌కు మరింత బలం రానుంది.

## అంగనవాడి నౌకర్లకు వెంటనే కొత్త మొబైల్‌ఫోన్లు సమకూర్చి సర్వేకు సహకరించండి :
### ప్రభుత్వానికి మనవి

బెంగళూరు,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధిః కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అయిదు గ్యారంటీ పథకాల గురించి ఇంటింటి సర్వే జరపాలని సర్కారు చేసిన ఆదేశాలు అమలుకావాలంటే మొదటగా అంగనవాడి కార్యకర్తలకు నూతన మొబైల్‌ఫోన్లను సమకూర్చి సర్వే చేసే అంగనవాడిల భత్యాన్ని పెంచాలని కర్ణాటక రాజ్య అంగనవాడి నౌకర్ల సంఘం అధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి కోరారు.

ఆమె ఆదివారం ఈమేరకు ప్రకటనలో తెలిపారు.గ్యారంటీ పథకాల సర్వే కోసం వెళ్లే సమయంలో అంగన వాడీ ల్లో ని విద్యార్థుల రక్షణ కోసం వేరే హెల్పర్లను ప్రాధాన్యత ఆధారంగా కేటా యించాలని కోరారు.ఇంటింటి సర్వేచేసే అంగనవాడీ టీచర్లకు ప్రతీ ఇంటి సర్వేకు సర్కారు 50రూపాయల భత్యాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీనికి ప్రతీ ఇంటికి 10రూపాయలు కేటాయించటం సరిపోద న్నారు.ఒక్కో కార్య కర్త రోజుకు 120గృహాలు సర్వే చేయాలని చేసిన ఆదేశాలు వలన అంగ నవాడీ టీచర్ల పైవర్కులోడ్ పడుతుంది. కోస్తాజిల్లాల్లో ప్రజల నివాసాలు దూరంగా ఉంటాయి.అక్కడ ప్రయాణించాలంటే భత్యం చాలదు.దీనిని ఒక్కో ఇంటికి 50రూపాయలుగా అమలుచేయాలని కోరారు.

## సురపుర కాంగ్రెస్ ఎంఎల్ఎ గుండెపోటుతో మృతి



ఎంఎల్ఎ రాజా వెంకటప్ప నాయక (ఫైల్ ఫోటో)

బెంగళూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త ప్రతినిధిః కళ్యాణ కర్ణాటక ప్రాంతం యాదగిరి జిల్లా సురపుర తాలూకా కాంగ్రెస్ శాసనసభ్యుడు రాజా వెంకటప్ప నాయక్(67) ఆదివారం గుండెపోటుకు గురై బెంగళూరులో మృతి చెందారు. ఆయన సురపుర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు 1994, 1999, 2013,2023లో ఎంఎల్‌గా ఎన్నికయ్యా రు. ఇటీవల ఈయన కర్ణా టక గోదాముల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరిం చారు. మైసూరులో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొ ని అనారోగ్యానికి గురైన ఈయన్ని మెరుగైన చికిత్స కోసం బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చేర్చగా ఈ మధ్యాహ్నం గుండెపోటుకు గురై తుదిశ్వాస విడి చారు.సీనియర్ శాసనసభ్యుడి మృతికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇవాళ మణిపాల్ ఆసుపత్రికి తరలి శాసన సభ్యుడి పార్థివదేహం వద్ద సంతాపం వెలిబుచ్చారు. రాజావెంకటప్ప నాయ క్ అంత్యక్రియలు సోమవారం సురపురలో సర్కారు గౌరవంతో జరుగుతాయని సిఎం చెప్పారు.కాగా సిట్టింగ్ ఎంఎల్ఎ మృతికి సంతాపంగా సోమవారం జరిగే విధానసభ సమావేశాన్ని వాయిదా వేస్తారని సిఎం చెప్పారు.

## భారతరాజ్యాంగాన్ని నియంత చేతుల్లో పడకుండా రక్షించుకోవాలి
### : దేశప్రజలకు మల్లికార్జున్‌ఖర్గే పిలుపు



.బెంగళూరు ప్యాలస్ మైదానంలో ఆదివారం జరిగిన సంవిధానజాగృతి జాతీయసమైక్యత సభలో మాట్లాడుతున్న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే తదితరులు

బెంగళూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధిఃనియంత చేతుల్లో చిక్కుకున్న భారతరాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు దేశప్రజలు సిద్ధం కా వాలని అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పిలుపి చ్చారు. ఆయన ఆదివారం బెంగళూరు ప్యాలస్ మైదానంలో జరిగిన సంవిధాన జాగృతి దేశసమైక్యత సమావేశంలో మాట్లాడారు.భారత గణ తంత్ర దినో త్సవం నాటినుంచి నెలరోజులపాటు కర్ణాటకలో సాంఘీక సంక్షేమశాఖ నిర్వ హించిన భారతరాజ్యాంగపీఠిక ప్లాటినం జూబిలీ ఉత్సవాల జాగృతిఅబి.యాన్ వలన కర్ణాటక ప్రజల్లో భారతరాజ్యంగం పట్ల జాగృతి కలిగించారని

మెచ్చుకున్నారు.భిన్నత్వంలో ఏకత్వమే భారత ప్రజాస్వామ్య వ్యవస్థను ఇన్నాళ్లు నిలబెట్టిందని చెప్పారు.దేశంలోప్రజాస్వామ్యపద్ధతుల్లో ఎన్నికైన సర్కారు కేంద్ర ప్రభుత్వం అడ్డదారుల్లో కూలగొట్టి నియంతృత్వం వైపు అడుగులు వేస్తోందని ఆరోపించారు.చట్టబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసి అధినాయకుడు చెప్పుచేతల్లో పెట్టుకున్నారని ఆరోపించార. ఎక్కడ వ్యక్తిపూజ పెరిగి భజనలు మొదలవుతాయో అక్కడ ప్రజాస్వామ్యం కష్టాల్లో పడుతుందని చెప్పారు.ఇపుడు దేశంలో ఇదే జరుగుతుంది.ప్రధాన మోదీ ప్రతీదానిని నేనే గ్యారంటీ అంటున్నారు.

ఆయన బిజెపి సర్కారు గ్యారంటీ లేదా భారత సర్కారు గ్యారంటీ అంటే అర్థం ఉందని చెప్పారు.ఏకవ్యక్తి పాలనకు భార తదేశం అడుగులు వేస్తోంది.వచ్చే రోజులు చాలా గడ్డుకాలం.దేశ సమగ్ర తకు రాజ్యాంగానికి గడ్డురోజులు దాపురిస్తున్నాయని చెప్పారు.నియంత పరి పాల నకు స్వస్తిచెప్పి భారతదేశ అభివృద్ధికి ప్రజలు నూతన వ్యవస్థకు పట్టం కట్టాలని పిలుపిచ్చారు.సభలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అంటే దేశ ప్రజలందరి సొత్తు అని చెప్పారు.మనం మొదట భారతీయులం.అ తరువాతనే ప్రాంతాల వారుగా, భాషలువారుగా గుర్తిస్తారని చెప్పారు.

భారతీయుడి ఉనికికి ప్రమాదం సంభ విస్తోంది.,రాజ్యాంగ విలువలకు పాలకులు తిలోదకాలు ఇస్తున్నారు.ఇది వ్యక్తి పూజకు కారణమైదేశం నియంతృత్వం వైపునకు పయనించే ప్రమాదం ఉం దని హెచ్చరించారు.భారతీయుడి మూల ఆశయాలను కాపాడుకోవాలంటే

రాజ్యంగాన్ని రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రతీ భారతీయుడిపైన ఉందన్నారు.సభలో జమ్మూకశ్మీర్ మాజీ సిఎం ఫారుక్ అబ్దుల్లా,

కర్ణాటక సిఎం సిద్దరామయ్య తదితరులు మాట్లాడారు.

## వీధి నాటకం ద్వారా హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన
### -ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులపట్ల వివక్ష చూపవద్దని సూచన



వజ్రకరూరులోని గాంధీ విగ్రహం కూడలిలో వీధి నాటకం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వజ్రకరూరు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం కూడలిలో ఆదివారం హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై వీధి నాటకం ద్వారా అవగాహన కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జంగం శ్రీనివాసులు కళాజాత బృందం వీధి నాటకం, పాటల ద్వారా ఎయిడ్స్ ఎలా వస్తుంది, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడమే కాకుండా హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులపట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ఐవీ/ఏయిడ్స్, క్షయ వ్యాధికిగల సంబంధం, సుఖ వ్యాధులు, చికిత్స, కండోమ్ ఉపయోగం గూర్చి వివరించారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏఆర్టీ మందులు, ఏపీఎస్ఏసీఎస్ ఆప్, టోల్‌ఫ్రీ నంబర్ 1097 గూర్చి కళాజాత బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ డి.నాగరాజు, వి.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

